www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 12 ఏప్రిల్ 2025

5

అన్నమయ్య





ఈద్గాలో తాగునీటి బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

కమనీయం.. రమణీయం



- వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు
- భారీగా తరలివచ్చిన ప్రజానీకం
- యాత్రికులతో కిక్కిరిసిన ఒంటిమిట్ట
- ఆధ్యాత్మిక శోభతో పరవశించిన ఏకశిలానగరి

దేశంలోనే రెండో భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీసీతారాముల కల్యాణం భక్త జనసందోహం, శ్రీరామ నామస్మరణల మధ్య వైభవంగా జరిగింది. విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని పౌర్ణమి పండు వెన్నెల్లో తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు, యాత్రికులు, పర్యాటకులు, సేవకులు పెద్దఎత్తున విచ్చేశారు. కడప-చెన్నయ్ ప్రధాన రహదారికి సమీపంలోని విశాలమైన మైదానంలో ఆకాశమంత చలువ పందిళ్లు వేసి పలు రకాల పూల పరిమళాలు, విద్యుత్ కాంతులు, భక్తుల కోలాటాలు, విద్యుత్ దీపాలంకారణలతో కూడిన కల్యాణ వేదిక వైకుంఠాన్ని తలపించింది. అంతకు ముందు సీతారాములవారిని ఆలయం నుంచి ఊరేగింపుగా మంగళ వాయిద్యాల నడమ కల్యాణ మండపం వద్ద ఆసీనులను చేశారు. వేదపండితులు ముందుగా ప్రత్యేక పూజలను నిర్వహించి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్యాణ వేదిక ప్రాంగణం నుంచి వీనుల విందుగా సాగిన వ్యాఖ్యానాలు, ప్రవచనాలు ప్రజలను తన్మయులను చేశాయి. కల్యాణ వేదిక ప్రాంగణంలో పలుచోట్ల ఎల్ఇడి తెరలను ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి ఏర్పాటు చేశారు. తమ వంశం గొప్పదంటే తమ వంశమే గొప్పదని కొంత మంది వేద పండితులు సీతమ్మ వైపు, శ్రీరాముల వారి వైపు మరికొందరుచేరి వేడుకను నేత్రపర్వంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాలనడుమ శ్రీసీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తులకు కనువిందు చేశాయి.



స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు

ప్రజాశక్తి-ప్రజాశక్తి ప్రతినిధి/ఒంటిమిట్ట

శ్రీకోదండరామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జగదభిరాముని కల్యాణానికి ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. టిటిడి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా కల్యాణ కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. తరువాత వారికి ఆలయ విశిష్టత, రాములవారి ప్రాశస్త్యం, సీతారాములకు చేయించిన బంగారు ఆభరణాల గురించి వివరించారు. శ్రీసీతారాముల విగ్రహాల శిరములపై జీలకర్ర, బెల్లం పెట్టారు. ఈ మహాద్భుత సన్నివేశాన్ని వేదపండితులు ప్రజానీకానికి చూపించి సీతమ్మ వారి మెడలో మగళసూత్రాన్ని ధరింపజేశారు. ఈ మహాద్భుత దృశ్యాన్ని చూసి తరించేందుకు విచ్చేసిన భక్తులు జైశ్రీరామా అనే రామనామ స్మరణలతో కల్యాణ వేదిక, కోదండరామాలయ పరిసర ప్రాంతమంతా మార్మోగింది. ఏకశిలానగరిలో కోదండరాముడి కల్యాణానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, టిటిడి జెఇఒ వీర బ్రహ్మం, టిటిడి బోర్డు మెంబర్లు ఎం.ఎస్.రాజు, జ్యోతుల నెహ్రూ, భాను ప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మీ, నన్నపనేని సదాశివరావు, శాంతా రామ్, తమ్మిశెట్టి జానకిదేవి, సుచిత్ర ఎల్లా, నరేష్‌కుమార్, ఎంపీ సిఎం.రమేష్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్‌పి ఇ.జి.అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు హాజరయ్యారు.

భారీగా తరలి వచ్చిన భక్తజనం : సాయంత్రం 5 గంటల నుండి భక్తజనం భారీగా తరలివచ్చారు. ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఎటు చూసిన భక్తులతోనే నిండి ఉంది. సాయంత్రం ఆరు గంటలకే జనంతో నిండిపోయింది. చాలా మంది ప్రాంగణం బయట, హైవే రోడ్డుపై నిలిచి అక్కడ టిటిడి ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్‌లలో కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి తరించారు

ముత్యాల తలంబ్రాలకు ఎగబడ్డ జనం : స్వామివారి కల్యాణం అనంతరం టిటిడి యంత్రాంగం తలంబ్రాలు పంపిణీ చేసింది.. వీటికోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసింది. కౌంటర్ల వద్ద జనం ఎగబడ్డారు. ఒక దశలో జనం తలంబ్రాలు పొందేందుకు తోసుకున్నారు. పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

గజ వాహనంపై సీతారాములు

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం రాత్రి శ్రీ సీతా రాముల కల్యాణం తరువాత గజవాహనంపై శ్రీ సీతారాములు భక్తులను కటాక్షించారు. సీతారాములు మాత్రమే కలిసి విహరించే ఈ గజ వాహనానికి ఎంతో విశిష్టత ఉంది. ఉదయం శివధను ర్బాలంకారంలో రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శిం చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూప రింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు బహూకరణ

ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు రూ.6.60 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలు పెన్నా సిమెంట్స్ అధినేత పి.ప్రతాప్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. నూతనంగా ఏడు కిలోల బంగారంతో తయారు చేసిన 3 స్వర్ణ కిరీటాలను ఆలయంలోటిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇఒ జెశ్యామల రావులకు దాత అందించారు. స్వామి, అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కిరీటాలను సీతారామ లక్ష్మణులకు అలంకరించారు.



స్వర్ణ కిరీటాలను ఛైర్మన్, ఇఒకు అందజేస్తున్న దాత పెన్నా సిమెంట్ ప్రతాప్‌రెడ్డి



భారీ జనసంద్రంతో నిండిన కల్యాణ వేదిక

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : మంత్రి

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇళు ,, పెన్షన్లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాత రాయచోటిలోని పాత ఈద్గాలో మంత్రి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కంటే రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం చేస్తామని చెప్పారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న పాత మసీదులో చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేసస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి



లబ్ధిదారులకు చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్ శ్రీధర్

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, జెసి, డిఆర్ఒ, అధికా రులు, వివిధ బిసి సంఘ నాయకులు ప్రతినిధులు పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాండవ్య నది బ్రిడ్జి వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జెసి ఆదర్శ్ రాజేం ద్రన్, డిఆర్ఒ మధుసూదన్‌రావు, బిసి సంఘాల నేతలు పాల్గొని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షతపై పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు జయంతిని ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంస్కర్త స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, ఉపాధ్యాయురాలిగా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారున్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధి కారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారున్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకొని, జీవితంలో మంచిగా ఎదిగి అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సమావేశంలో డిఆర్ఒ మధుసూదన్‌రావు, వివిధ బిసి సంఘాల నాయకులు, ప్రతిని ధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరే షన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 707 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున మొత్తంగా రూ.14.14కోట్ల రాయితీ మెగా చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి సురేష్‌కుమార్, బిసి కార్పొరేషన్ డిఇఎస్. జయసింహ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గురుప్రసాద్

టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్ విద్య

ప్రజాశక్తి-మదనపల్లె

నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్ విద్యను అభ్యసించాలని కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కంప్యూటర్ క్లబ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఇప్పటి పరిస్థితులలో టెక్నాలజీ ముఖ్య పాత్ర పోషిస్తోందని దానికి అనుగుణముగా కంప్యూటర్ క్లబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు, ఆర్టిఫిషల్ ఇంటెలెజన్స్ మొదలగు వాటి ద్వారా విద్యార్థులు నవీకరణ అవడానికి చాలా అవకాశాలు ఉంటాయన్నారు. ఈ క్లబ్‌లో కొడెతాన్, హాక్తాన్, పెంటతాన్ మొదలగు పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఢీ కోడింగ్ లేదా ప్రోగ్రామ్మింగ్, సాఫ్ట్ వేర్ ప్రోగ్రామ్ లు లేదా ఇతర ఉత్పత్తులను రూపొందించడానికి లేదా మెరుగు పరచటానికి సహాయపడతాయన్నారు. ఈ రోజు విధార్థులు ప్రాజెక్ట్ ఎక్స్పో ను ప్రదర్శించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర కుమార్, ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ రమ్య, దుర్గ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటమిట్ట దేవాలయాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీతారామ కల్యాణ మహోత్సవం ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరామ రాజ్యాన్ని మళ్లీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలందరూ శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను ప్రధాన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ఈ ఆలయాన్ని దశాబ్ద కాలం క్రితమే టిటిడికి ఇవ్వడమైనదన్నారు. తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలన్న నిశ్చయాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఒంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఇక్కడి కొండలపై ఆయుర్వేద మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. ఒంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది 2047 నాటికి ప్రపంచంలో నంబర్ వన్ దేశంగా మారుతుందని చెప్పారు. తర్వాత టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నప్రసాదం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి ఇఒ జె.శ్యామల రావు, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవం అనంతరం మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

హంసవాహనంపై విహరించిన రామచంద్రుడు

- ముగిసిన పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలు
- కోలాహలంగా వసంతోత్సవం
- భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ముగ్ధమనోహర రామచంద్రుడు హంసవాహనాన్ని అధిరోహించి, భక్తులను కటాక్షించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు స్వామివారికి వసంతోత్సవం నిర్వహించి, తిరుమాడవీధుల్లో విహరింపజేస్తూ కోలాహలంగా భక్తులు వసంతోత్సవం జరుపుకున్నారు. సీతారామలక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. ముగ్ధమనోహరంగా అలంకరించిన దేవదేవుడిని రాత్రి 8గంటలకు హంసవాహనంపై అధిష్టింపజేసి తిరుమాడవీధుల్లో ఊరేగించారు. మహిళలు నేతిదీపాలతో స్వాగతం పలుకుతూ కర్పూరహారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాత్రి 10 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ధ్వజావరోహణ కార్యక్రమంతో శ్రీపట్టాభిరాముడి శోభకృత్ నామ సంవత్సర సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో భక్తులు, రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.



హంసవాహనంపై విహరిస్తున్న రామచంద్రుడు

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారత రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి, కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విసికె నాయకులు అన్నారు. ఈ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ శ్రేణులతోపాటు సిపిఐ, కాంగ్రెస్, మదనపల్లె నౌజవాన్ కౌన్సిల్, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని బెంగళూరు బస్టాండును దిగ్బంధం చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా బ్యానర్లు, ప్లకార్డులు, నల్ల జెండాలు ప్రదర్శిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్, బాస్ రాష్ట్ర కార్యదర్శి పీర్‌బాషా, కాంగ్రెస్ పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జి రెడ్డిసాహెబ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు తోపు కృష్ణప్ప, మదనపల్లె నౌజవాన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఫైజ్ అహ్మద్, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కోనేటి దివాకర్, న్యాయవాది సుహేల్ మాట్లాడుతూ దేశంలో వక్ఫ్ ఆస్తులు 9.40 లక్షల ఎకరాలు ఉన్నాయని, విలువైన ఈ భూములను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కుబేరులకు అప్పగించడానికే వక్ఫ్ సవరణ చట్టం తెచ్చారని పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం అమలు చెయ్యబోమని ప్రకటించి, ముస్లిం మసీదుల ఆస్తులకు రక్షణ కల్పిస్తామన్న భరోసా కల్పించాలని కోరారు. మన దేశంలో ఉన్న 25 కోట్ల మంది ముస్లిం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.ఎల్.నరసింహులు, కోటూరి మురళి, బాస్ రాష్ట్ర కోశాధికారి నీరుగట్టి రమణ తోపాటు విసికె, బాస్ నాయకులు చాట్ల బయన్న, ఇర్ఫాన్ పఠాన్, రెడ్డిప్రసాద్, సొన్నికంటి రెడ్డెప్ప, మదనపల్లె నౌజవాన్ కౌన్సిల్ నాయకులు నూర్ అయాజ్, సైసావలి, అక్బర్, ఇలియాజ్, ముఖిత్, ఏజాస్ పాల్గొన్నారు.



వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా మానవహారం


ప్రత్యేక అలంకరణలో సీతారాముల ప్రతిమలు

ఘనంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండలం అనంతంపల్లి గ్రామంలో దేసు ఈశ్వరయ్య, విజయ లక్ష్మి కుమారుడు దేసు ప్రకాష్‌రెడ్డి హరిత దంపతులు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శివశర్మ, ఆత్రేయ ఆధ్వ ర్యంలో మంత్రోచ్చరణలు మధ్య కమనీయం రమణీయంగా నిర్వహించారు. కల్యాణ వేదికను పూలతో సుందరంగా అలంకరించి సీతారామ లక్ష్మణ హను మంత ఉత్సవ విగ్రహాలను కొలువు తీర్చి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహిం చారు. ముత్యాల తలంబ్రాలు జారవిడిచారు. కళ్యాణం అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రివేళ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సాంప్రదాయబద్ధమైన కోలాటాల నడుమ వైభవంగా బ్రహ్మోత్సవం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి హరినాథ్ రెడ్డి, వల్లూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పోత్తపి అశోక్ రెడ్డి, దేసు నారాయణరెడ్డి, నారపురెడ్డి అచ్యుత్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు

ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

ప్రజాశక్తి-పుల్లంపేట

ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చేరే విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ లీలా శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20న జరగవలసిన ఆరవ తరగతిలో చేరే ప్రవేశ పరీక్షను 21వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. 20 న ఈస్టర్ పండుగ ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్పును చేపట్టినట్లు తెలిపారు. ఆరో తరగతి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి 21వ తేదీన జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. త్వరలోనే ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించడం జరుగుతుందని అన్నారు. **కలకడ:** ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చేరే విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో మార్పు చేసినట్లు ప్రిన్సిపల్ మలంషావలి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20న జరగవలసిన ఆరవ తరగతిలో చేరే ప్రవేశ పరీక్షను ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20 తేదీన ఈస్టర్ పండుగ ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్పును చేపట్టినట్లు తెలిపారు.ఆరో తరగతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి 21వ తేదీన జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు.



విద్యార్థికి సర్టిఫికెట్ అందిస్తున్న అబ్దుల్‌ఖాదర్

'తపస్య'లో ఘనంగా స్నాతకోత్సవం

ప్రజాశక్తి-కలికిరి

తపస్య విద్యా సంస్థలో ప్రిన్సిపల్ రామానుజుల నాయుడు ఆధ్వర్యంలో స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లి అబ్దుల్ ఖాదర్ హాజరై విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం కరెస్పాండెంట్‌తో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి శివప్రసాద్, అబ్దుల్ ఖాదర్‌ను దుశ్శాలువాతో పిల్లలకు సర్టిఫి కట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రాంగణ ఎంపికల్లో 38 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు మార్గదర్శి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలో 38 మంది ఉద్యోగాల కోసం అర్హత సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ కె.నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ప్రముఖ కంపెనీలైన మారుతి సుజుకి, జపాన్ కంపెనీ డైకాన్, ఆల్టిస్ట్ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లకు 92 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 38 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.నాగార్జునరెడ్డి, ప్రిన్సి పల్ ఎన్.చంద్రశేఖర్ నాయుడు, డైరెక్టర్లు ఎం లోకేశ్వరరెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆర్.సుధానంద రెడ్డి, పి.జనార్ధనరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ఆర్‌టిసి ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి గ్యారేజీలో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ నిర్మల 2025 మార్చి నెలలో అత్యధిక కెయంపియల్ సాధించి తమ ప్రతిభచాటుకున్నన్న డ్రైవర్లు ఎంఆర్ మూర్తికి రూ.500లు, మరో డ్రైవర్ వి. సిద్దయ్యకు రూ.300లు బహుమతిగా చెక్కులను అందించారు. ఎంఆర్ మూర్తి 147 లీటర్ల డీజిల్ పొదుపు చేసి ప్రథమ బహుమతిని, 123 లీటర్ల డీజిల్ పొదుపు చేసిన మరో డ్రైవర్ వి.సిద్దయ్య ద్వితీయ బహుమతిని అందుకున్నారు. డ్రైవర్లు, కండక్టర్లను ఉద్దేశించి డిఎం మాట్లాడుతూ ప్రమాద రహిత, ఇంధన పొదుపు, ఆదాయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే అత్యధిక ఈపీకే సాధించి డిపో ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సహకరించాలని డిఎం కోరారు. గ్యారేజ్ సిబ్బందికి ఫ్రీ బ్రేక్‌డౌన్ గురించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్‌ఛార్జి, సూపర్ వైజర్స్, అసోసియేషన్ లీడర్స్, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.



ఉత్తమ డ్రైవర్లకు చెక్కును అందిస్తున్న డిఎం నిర్మల

ఘనంగా జ్యోతిరావు ఫూలే జయంతి


మదనపల్లి : మాట్లాడుతున్న శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె

భారత సమాజాన్ని విచ్ఛిన్నం చేసి, అంధకారంలోకి నెట్టేసిన వర్ణాశ్రమ అధర్మాలకు విరు ద్ధంగా గొప్ప సంఘ సంస్కరనోద్యమాన్ని నడిపిన ఆధునిక యుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ పేర్కొన్నారు. మహాత్మా పూలే 198వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బెంగళూరు రోడ్డులోని న్యూ అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో మదనపల్లె టమాటో మార్కెట్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా, మహబూబ్ పీర్, మహమ్మద్ అలీ, రవి, సోను పాల్గొన్నారు. మాలమహానాడు కార్యాలయంలో మాలమహానాడు జాతీయ వర్కింగ్ అధ్యక్షులు యమల సుదర్శనం పూలమాల వేసి నివాళులు అర్పించారు. **మదనపల్లెఅర్బన్ :**మదనపల్లి పట్టణంలోని ఒక పాఠశాలకి జ్యోతిరావుపూలే పేరుని నామకరణం చేస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. నీరుగట్టువారిపల్లె మార్కెట్ యార్డు ఉన్న పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి జనసభ నాయకులు రాజశేఖర్, శ్రీచందు, బిసి నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట** : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని బాస్,బహుజనుల ఆధ్వర్యంలో జ్యోతిచౌక్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు,బలహీన వర్గాలలో చైతన్యం రావాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని,అణగారిన వర్గాల వికాసం కోసం వారు అవిరళ పోరాటం చేసారని అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్రప టానికి ఎంఇఓలు ఆర్.రెడ్డిశేఖర్, డి.భీమేశ్వరాచారి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బాస్ సచిన్, సింగన్న, నర్సింహులు, బండి రమణ, సిద్ధప్ప నాయుడు, అయూబ్, కుడు ముశరత్, సొట్ట గంగా, వేణుగోపాలరెడ్డి, చౌడప్ప, మస్తాన్ పాల్గొన్నారు. **పీలేరు:** భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనాలందుకున్న విశిష్టమూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే అని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా బిసి హక్కుల పోరాట సమితి, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు సంయుక్తంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతలకు, వివక్షతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన తీరు అమోఘమని అన్నారు. కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు సుధారాణి, ఎస్ఎస్ మణి, జి.రఫీ (స్పోర్ట్స్), చింతకాయల చైతు, అబ్బవరం సురేష్ ,శివకుమార్, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లెపాగు హరినాధ, ముల్లంగి గురవయ్య, సురేంద్ర పాల్గొన్నారు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మల ధరణి కుమార్, మల్లికార్జున, బీసీ హక్కుల పోరాట సమితి నాయకురాలు సుధారాణి, ఆటో వర్కర్స్ యూనియన రాష్ట్ర నాయకులు బోదేషావలి కూడా జ్యోతీరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎన్ఎస్‌డబ్ల్యూఐ రాష్ట్ర నాయకులు అమృత తేజ ఆధ్వర్యంలో విద్యార్థులు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.


పీలేరు: జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి


రైతులకు సూచనలు ఇస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వ్యవసాయ రంగంలో రైతులు అధిక దిగుబడులను సాధించ డానికి యాజమాన్య పద్ధతులను తప్పక అవలంబించాలని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వై.పీరు సాహెబ్, ఎస్.సోమశేఖర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగంవారిపల్లి పరిధిలో రైతులు సాగు చేసిన వివిధ పంటలను నిమ్మనపల్లె-2 వ్యవసాయ సహాయకులు శ్రీకాం త్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు తగు సూచనలు చేశారు. వరిలో చిరు సంచుల ప్రదర్శనలో ఉన్నటువంటి ఎన్ఎల్ఆర్ - 3648 రకాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. మిరప పంటలను పరిశీలించి ఎండ తాకిడికి వచ్చే ముడత రోగ నివారణకు డైఫెండియురాన్ 1.5 గ్రామాన్ని లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచిం చారు. మామిడిలో డిమాండ్ ఉన్న బెనిష, మల్లిక, ఇమామ్ పసంద్ వంటి రకానికి ఫ్రూట్ కవర్లు వాడడం ద్వారా పురుగు, తెగుళ్లు ఆశించకుండా నాణ్య మైన దిగుబడిని సాధించి, అధిక ధరలను పొందవచ్చని అన్నారు. ఫ్రూట్ కవర్లో వాడడం ద్వారా మామిడిపండు నాణ్య తతో ఉంటుందని తద్వారా మార్కెట్లో అటువంటి వాటికి మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో, అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.

మెరుగైన ప్రజా ఆరోగ్య సేవే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సేవలో, రాష్ట్ర అభివృద్ధిలో నిమగ్నమై ఉందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం నిమ్మనపల్లి మండలంలో ఆయన పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో ప్రజా ఆరోగ్య సేవ నిమిత్తం రూ.50 లక్షల నిధులతో నిర్మించదలచిన మెడికల్ ల్యాబ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే స్థానిక నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, మురుగనీటి కాలువల నిర్మాణం చేపట్టామని, పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టెల నిర్మా ణాన్ని చేపట్టామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉందని, ఇక్కడ ప్రతిరోజు 120కి పైగా రోగులు ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. రోగులు వైద్య పరీక్షల నిమిత్తం వాల్మీకిపురంకు, మదనపల్లెకు వెళ్లాల్సి వస్తోందని, వారికి మెరుగైన వైద్య సేవలు అందిం చడానికి ఆసుపత్రి ఆవరణంలో మెడికల్ ల్యాబ్ నిర్మించడానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులను ప్రారంభించి వీలైనంత త్వరగా ప్రజలకు మెడికల్ ల్యాబ్ ను అందుబాటులోకి తెస్తా మన్నారు. నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క డాక్టరు, కేవలం ముగ్గురు స్టాఫ్ నర్సులు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని వెంటనే అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఒను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక సెక్యూరిటీ గార్డును వెంటనే నియమిం చాలని ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, ఆర్‌జె.వెంకటేష్, రాజన్న, సుధాకర్‌రావు, మల్లికార్జున, శ్రీపతి, దేవేంద్రరెడ్డి, సర్పంచులు పాపులమ్మ మల్లప్ప, సుబ్రమ ణ్యం, శ్రీవాణి నవీన్, ఆర్‌అండ్‌బి ఇఇ అరవింద దేవి, డిఇఇ సూర్యానా రాయణరెడ్డి, ఎఇ బుచ్రయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఎపిఒ రమేష్ పాల్గొన్నారు.


మెడికల్ ల్యాబ్ భవనానికి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

వసతి గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడిఒ


ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడలో ఉన్న ఆదర్శ పాఠశాలకు అనుసంధానంగా నిర్వహిస్తున్న వసతి గృహ నిర్మాణాన్ని ఎంపిడిఒ అబ్దుల్‌రహీం పరిశీలించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చినట్టు తెలిపారు. వసతి గృహ గోడలను పట ిష్టంగా నిర్మించాలని దానికి ఏర్పాటు చేస్తున్న తలుపులు మంచి గట్టి కోయతో తయారు చేయాలని సూచించినట్టు తెలిపారు.వసతి గృహానికి ప్రహరీ లేనందున ప్రిన్సిపల్ మలం షావలి, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్ నాయు డులు, ఎంపిడిఒకు ప్రహరీ నిర్మాణాల కోసం వినతిపత్రం సమ ర్పించినట్లు తెలిపారు. పాఠశాలలో నీటి ఎద్దడి ఉన్నట్లు ప్రిన్సిపల్, చైర్మన్ తెలపడంతో నూతన బోరుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ మునీంద్రనాయక్, పిఆర్ఎఇ రూప్ సాగర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సమరసింహారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - రాయచోటి

ఎపి మోడల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 20న నిర్వహించబోయే పరీక్ష వాయిదా పడిందని డిఇఒ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 20న ఈస్టర్ పండగ ఉన్నందున పరీక్షను 21వ తేదీకి మార్చామని తెలిపారు. ఈ విషయానికి విద్యార్థులకు గమనించి 21న ఉదయం 10 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్‌ను www.cse.ap.gov.in లేదా www.apms.apcfss.in వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

బిసిలకు 52 శాతం రిజర్వేషన్స్ కల్పించాలి

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని బిసిలకు 52 శాతం రిజర్వేషన్ రిజర్వేషన్లు కల్పిం చాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్‌కుమార్ పేర్కొన్నారు. శు క్రవారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట బిసి సమరభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో 52 శాతం ఉన్నటువంటి బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు .లేకుంటే ఇటువంటి నిరసన, పోరాటాలు చేసి రిజర్వేషన్ సాధించుకుంటామని చెప్పారు. సమరభేరీలో బిసి సంఘాలు, కుల సంఘాలు పాల్గొని బహుజన్ సమాజ్ పార్టీకి తన వంతు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, ఇన్‌ఛార్జులు మిద్దెపల్లె బాలాజీ, ఆంజనేయులు, వై రమణ, సెక్రటరీ నరసిం హులు, జనరల్ సెక్రటరీ సోమశేఖర్, పట్టణ సీనియర్ న్యాయవాది హక్కుల సంఘం నాయకులు టి.ఈశ్వర్, బహుజన వాది రెడ్డి వరప్రసాద్, మల్లూరి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, సెక్రటరీ శ్రీనివాసులు, పట్టణ న్యాయ వాది నాగముని, బిసి నాయకులు నరసింహచారి, వడ్డెర విద్యావంతుల ఫోరం కన్వీనర్ జీవానందం జయరామయ్య, బిఎస్‌పి రాజంపేట అసెంబ్లీ అధ్యక్షులు రామ్మోహన్, తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మల్లిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె జనసేన నాయకులు చామంచుల మల్లికను ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో బిసి సంఘం, జనసేన నాయకులతో కలసి విలేకరులతో ఆమె మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన జనసేన నాయ కులకు, బిసి సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. బిసిల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రమణ, రూప, సిద్దయ్య, కళ్యాణి, రేఖ పాల్గొన్నారు.


సుండుపల్లి : గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ సూపర్‌వైజర్

సురక్షిత కాన్పు శ్రేయస్కరం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

సురక్షిత కాన్పు ప్రతీ గర్భవతి హక్కు అని నిమ్మనపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అగ్రహారంలో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా హాజరైన తల్లులకు, వృద్ధులకు, జాతీయ సురక్షిత మాతృ దినోత్సవం సందర్భంగా అవగాహనా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నేటి కిశోర బాలికలే రేపటి కాబోయే తల్లులని అన్నారు. అందుకే వారు రక్తహీనతకు గురి కాకుండా రాగి జావా, బెల్లం చెక్కీలు, కోడిగుడ్లు, ప్రతీ గురువారం ఐరెన్ మాత్ర ఇస్తున్నామని తెలిపారు. బాల్య వివాహల వల్ల కలుగు ఇబ్బందులు గురించి వివరించారు. గర్భం ధరించిన వెంటనే ఆశా, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తల దగ్గర పేరు నమోదు చేసుకుని ఎంసిపి కార్డు తీసుకోవాలన్నారు. రెండు మోతాదులు టిడి టీకాలు, ఐరెన్, కాల్షియయ్ మాత్రలు తీసుకుని క్రమం తప్పకుండ ప్రతీ నెల 9న పిఎంఎస్ఎంఎ కార్యక్రమానికి హాజరై వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పిఎంఎంవివై పపథకం కింద నమోదు చేసుకుని రు.5 వేలు పొంద వచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరగడం ద్వారా జనన ధ్రువ పత్రం ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఎఎన్ఎం లీలరాణి, ఆశ కార్యకర్త ఉమ్మా, అంగన్వాడీ కార్యకర్త సరస్వతి, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు. **రామాపురం :** గర్భిణులు, బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె సిడిపిఒ పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టర్‌లో శుక్రవారం పోషణ్ పట్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెహాజరై మాట్లాడుతూ గర్భం దాల్చిన మహిళా మొదటి వెయ్యి రోజులో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో వెయ్యి రోజులు పాలు, గుడ్లు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తారన్నారని అన్నారు. కిశోర బాలికలు, గర్భిణులకు రక్తహీనత రాకుండా మంచి ఆహారం తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ సుజాతరెడ్డి, అంగన్వాడీ టీచర్, ఆయాలు, గర్భిణులు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండలంలోని సుండుపల్లె గ్రామ పంచాయతీలో పెద్దమాదిగపల్లె అంగన్వాడీ కేంద్రంలోని తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు సూపర్‌వైజర్ వెంకటలక్షుమ్మ అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లిపాలు పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెల వరకు తాపించాలని ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు. తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సుండుపల్లె-2 అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** చేతులు పరిశుభ్రం తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుంధతి, సర్తాజ్ తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వాల్మీకిపురం కలికిరి మండలం కలికిరి-4 అంగన్వాడీ కేంద్రా లలో 8 నుంచి 22 వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవాలలో శుక్రవారం శుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుంధతి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ తల్లులు హాజరయ్యారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని కాలువపల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రెడ్డప్పకు శు క్రవారం ఎస్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రెడ్డప్ప ఒక గొప్ప ఉపాధ్యాయుడే కాదు, ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తని కొనియాడారు. ఆయన తన కళతో విద్యార్థుల్లో సృజనాత్మకతను నింపారని అన్నారు. తన వీడ్కోలు సన్మానానికి స్పందించిన రెడ్డెప్ప మాట్లాడుతూ తన జీవితంలో విద్యార్థులే ముఖ్యమని, వారి భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. తన కళను మరింతగా అభివృద్ధి చేసి సమాజానికి ఉపయోగపడే చిత్రాలను వేస్తానని అన్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు రెడ్డెప్పను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

క్రైం కార్నర్


విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ధ్వంసమైన కారు

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-పుల్లంపేట

కడప-రేణిగుంట జాతీయ రహదారి 716 పై అనంతంపల్లి మలుపు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుప్రమాదం తప్పిపో యింది. వివరాలలోకి వెళ్తే పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి చెందిన అక్క, తమ్ముడు, ఓ చిన్నారి కలిసి తమ స్వగృహం అయిన రైల్వే కోడూరుకి వెళుతూ మార్గమధ్యంలో అనంతంపల్లి సినిమా హాల్ మలుపు వద్ద హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని అతి వేగంగా ఢీకొన్నారు. ఢీకొని సుమారు 30అడుగులు దూరం విద్యుత్ స్తంభాన్ని వీరు ప్రయాణి స్తున్న కారు లాక్కుని వెళ్ళింది. ఆసమయంలో విద్యుత్ లైన్ కింద ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. కేవలం కారు మాత్రం ధ్వంసం కాగా కారులో ఉన్న అక్క, తమ్ముడు పెను ప్రమా దం నుంచి తప్పించుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనంతంపల్లి మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తే ఇలాంటి పెను ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని గ్రామస్తులు తెలిపారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కళాశాలకు వెళ్లిన విద్యార్థిని అదృశ్యం కావడంపై శుక్రవారం మదన పల్లె ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు అయ్యింది. సిఐ ఎరిసావల్లి కథనం మేరకు.. పట్టణ శివారులోని జగన్ కాలనీలో నివాసమున్న ఇంటర్ విద్యార్థిని స్థానికంగా ఉన్న ఒక కళాశాలకు గురువారం వెళ్లిందన్నారు. ఎంతసే పటికి కళాశాల నుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదం డ్రులు పలు చోట్ల గాలించారు. ఎక్కడా ఆచూకి దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఈ మేరకు.. విద్యార్థిని పై అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.